తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
15 జూలై 2026
పేజీలు : 8
Follow :

## తెలంగాణ గ్రామర్ స్కూల్లో రోబోటిక్స్ కార్యక్రమం ఘనంగా ప్రారంభం

**కల్లూరు జూలై 14(జనంసాక్షి)**
తెలంగాణ గ్రామర్ స్కూల్లో రోబోటిక్స్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కల్లూరులో మొట్టమొదటిసారిగా విద్యార్థులకు రోబోటిక్స్ విద్యను అందిస్తున్న పాఠశాలగా తెలంగాణ గ్రామర్ స్కూల్ నిలిచింది. ఈ కార్యక్రమానికి క్రీసెంట్ ఫార్మా కంపెనీ హైదరాబాద్ అధినేత తెలంగాణ గ్రామర్ స్కూల్ చైర్మన్ ఎస్.కె. జానిమియా ముఖ్య అతిథిగా హాజరై వైస్ చైర్మన్ పసుమర్తి చందర్ రావు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంపొందుతాయని తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోబోటిక్స్ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. తెలంగాణ గ్రామర్ స్కూల్, కల్లూరు విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక ఆధారిత విద్యను అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.









## నిరుద్యోగ యువత వరల్డ్ యూత్ స్కిల్‌డేలో పాల్గొనాలి

### ఐటీడీఏ పీవో బి.రాల్



**భద్రాచలం జూలై 14 (జనంసాక్షి) :** వరల్డ్ యూత్ డే సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేట వైటీసీల్లో నిరుద్యోగ గిరిజన యువతకు వివిధ ఉపాధి కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాల్ తెలిపారు. భద్రాచలంలో జూనియర్ సాఫ్ట్వేర్ డవలపర్, బ్యూటీ థెరపిస్టు, వేర్‌హౌజ్ సూపర్‌వైజరు, గెస్ట్ సర్వీసు ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ హార్డ్వేర్ టెక్నిషియన్ కోర్సుల్లో, ఇల్లందు వైటీసీలో మల్టీ స్కిల్ టెక్నీషియన్, జనరల్ డ్యూటీ అసిస్టెంటు, సోలార్ పంప్ టెక్నిషియన్, మైక్రో ఇరిగేషన్ టెక్నిషియన్, అశ్వారావు పేట వైటీసీలో బ్యూటీ థెరపిస్టు, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్టోలియో మేకప్ ఆర్టిస్టు, డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల వారు ఆధార్, కులం, పాస్ఫోటోతో బుధవారం 9 గంటలకు భద్రాచలం ఐటీడీఏలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 7993102529 నెంబర్లో సంప్రదించాలని కోరారు.



## పోచంపల్లి పారిశుధ్యానికి

# గ్రీన్ బూస్ట్..

### ఈవీ పారిశుధ్య వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూలై 14 (జనంసాక్షి):**
పోచంపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య సేవలను మరింత పటిష్టం చేసేందుకు రెండు నూతన ఎలక్ట్రిక్ పారిశుధ్య వాహనాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పారిశుధ్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. నూతన ఈవీ పారిశుధ్య వాహనాల ద్వారా ఇంటింటా చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ మరింత వేగవంతంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని, దీంతో పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కమిషనర్ డి. అంజన్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజనీ, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి, కర్నాటి వరలక్ష్మి, రాపోలు కావ్య, దేవరాయ కుమార్, కో ఆప్షన్ సభ్యులు మద్ది మధుసూదన్ రెడ్డి, సయ్యద్ అజాస్, పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర్, ఏఈలు మనోహర, లోకేష్, జగపతిబాబు, హెచ్ఎండిఏ ఏఈ వెంకన్న, మున్సిపల్ మేనేజర్ నిర్మల, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, హౌసింగ్ ఏఈ శివాజీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### పత్రికల్లో కథనాలు వచ్చినా

## కదలని యంత్రాంగం

○మాడుగులపల్లి వాటర్ ప్లాంట్ వివాదంపై అధికారుల మొండివైఖరి ○స్పందించని ఉన్నతాధికారులు సమస్యపై దృష్టి సారించని వాటర్ షెడ్ విభాగం
○పిల్లల దాహార్తి కంటే పట్టింపులే ముఖ్యమా? అని స్థానికుల ఆగ్రహం

వార్తా లోపలి పేజీలో




## పోచంపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం

○ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష

**భూదాన్ పోచంపల్లి, జూలై 14 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఎండీఏ ద్వారా భువనగిరి నియోజకవర్గానికి రూ.56 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అందులో భూదాన్ పోచంపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నేతన్నల నిలయమైన పోచంపల్లిలో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికల అభివృద్ధి, విద్యుత్ మౌలిక సదుపాయాలు, అమృత్ పథకం కింద రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.7.90 కోట్ల నిధులు కేటాయించామని, చేపట్టిన పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పోచంపల్లి పెద్ద చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల నాణ్యతతో పాటు గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

**టేకులపల్లి,జూలై 14( జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాలు, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలయాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా10 ఆర్డీవో కార్యాలయాలు, 107 తహసిల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ. 263 కోట్ల 25 లక్షల నిధులను మంజూరు చేస్తూ జీవో నంబర్ 375 (ఉ.రా.ఖీబి.ఔనీ.375, తేది: 25.06.2026) విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా ఒక్కో భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయలను కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం నాలుగు తహసిల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరు కాగా, అందులో టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం కూడా ఒకటి కావడం విశేషం.ఈ క్రమంలో మంగళవారం తెలంగాణ హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఉన్నతాధికారులు టేకులపల్లి మండలాన్ని సందర్శించారు. నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలిం చేందుకు అధికారులు ఇక్కడికి చేరుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోనే నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని తహసిల్దార్ ఎల్. వీరభద్రం అధికారులకు చూపించారు. ఈ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు,భవన నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక కొలతలను సేకరించారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో హౌసింగ్ డిపార్ట్ మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఖఆ) సాయిరాం, డీఈ (ఆఇ) ఖలీల్, జేఈ గణేష్‌తో పాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. త్వరలోనే అత్యాధునిక వసతులతో కూడిన నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణం ప్రారంభం కానుందని, దీనివల్ల ప్రజలకు, రెవెన్యూ సిబ్బందికి మెరుగైన సేవలందించేందుకు వీలవుతుందని తహసిల్దార్ ఎల్. వీరభద్రం ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.







# 42వ డివిజన్‌లో వేగంగా ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియ

**ఖమ్మం, జూలై 14, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలోని 42వ డివిజన్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. 42 వ డివిజన్లో ఈ ప్రక్రియను తాజా మాజీ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకలపాటి శేషగిరి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సొందు పర్యవేక్షిస్తున్నారు. డివిజన్‌లో మొత్తం 4,862 ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు సుమారు 4,000 ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌ఏలు సేకరించారు. వాటిలో 3,000 మంది ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో విజయవంతంగా నమోదు చేశారు. మిగిలిన ఫారాల సేకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను కూడా మరో రెండు మూడు రోజుల్లో పూర్తిచేయాలని బీఎల్‌ఏలు లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఇంటికీ వెళ్లి కృషి చేస్తున్నారు. గత రెండు నెలలుగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మ్యాపింగ్ దశ నుంచి ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన సహకారం అందించడం వల్లే ఈ స్థాయిలో ఆన్‌లైన్ నమోదు సాధ్యమైందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి కమర్తపు మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్‌బాబా, మాజీ మేయర్ పునుకొలను నీరజ పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏల పనితీరును వారు అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో పనిచేస్తే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 42వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఘనంగా 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ

### -పల్లెగూడెం సెక్షన్‌లో ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనం

ఖమ్మం రూరల్, జూలై 14 (జనం సాక్షి )
విద్యుత్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని పల్లెగూడెం సెక్షన్‌లో మంగళవారం యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సెక్రటరీ సల్వాజీ వెంకటరమణ యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సంఘటిత శక్తే బలమని, విద్యుత్ శాఖ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఉద్యోగులంతా ఐక్యతతో పనిచేస్తూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శేషగిరిరావు, రమణారెడ్డి, సీతారామయ్య, నాయకులు పూజ సురేష్, పి.భాస్కర్, కే. కృష్ణార్జున్, బి. సాయికృష్ణ, డి. నాగేంద్ర, గాంధీ, ఏ. రమేష్, రాము, వెంకట్రావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనియన్ సభ్యులు ఉద్యోగుల ఐక్యతను చాటుతూ సంఘీభావం వ్యక్తం చేశారు.



## జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ అమలు చేయాలి

### ఎంఈఓకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి

**బూర్గంపహాడ్ జూలై 14 (జనంసాక్షి)**
అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే ప్రభుత్వ ఉత్తర్వులను మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని వారు కోరగా, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి తగిన చర్యలు చేపడతామని ఎంఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోండి

### ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్ చందు

**టేకులపల్లి, జులై 14 (జనంసాక్షి):**
ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున కాలువలు, చెరువు ఆయకట్టు ప్రాంతాల్లోని రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవా లని ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్ చందు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని ప్రెగల్లపాడు రైతువేదికలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం వలన వర్ష పాతం తగ్గే అవకాశం అలాగే పంట దిగుబడుల్లో తగ్గుదల ఉండవచ్చని రైతులకు ఎల్ నినో ప్రభావం గురించి వివరించారు.రైతులు కాలువలు, చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత ను బట్టి వరికి బదులుగా జొన్న, సజ్జలు కందులు, మినుములు, నువ్వులు అలసందలు, ఆముదం, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలు పండించాలని తెలిపారు.భూమిలో తేమ ఏర్పడే వరకు ఎరువుల వినియోగాన్ని వాయిదా వేయాలని,దీర్ఘ కాలిక పొడి పరిస్థితి లో 2 శాతం యూరియా లేదా 1శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని ఆకుల పై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరం హనుమంతు, ఏ ఈ ఓ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.




# మంత్రుల పర్యటన రద్దును కూడా రాజకీయంగా చూడటం సరికాదు: పేరం వెంకటేశ్వర్లు

**పినపాక, జూలై 14(జనంసాక్షి):**
మంత్రుల పర్యటన రద్దు అయిన విషయాన్ని కూడా రాజకీయంగా చూడటం బీఆర్ఎస్ నాయకులకు తగదని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు తీవ్రస్థాయి లో విమర్శించారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రద్దుకు అనేక కారణాలు ఉండవచ్చని, ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడడం సరైంది కాదన్నారు. మీ పార్టీ నాయకుల పర్యటనలు ఎప్పుడూ రద్దు కాలేదా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత ఏం చేయాలో అర్థం కాక పనికిమాలిన ఆరోపణలు చేస్తూ ప్రెస్ మీట్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని చెప్పారు. ఆ సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని, దానిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, అనవసర విమర్శలు చేయకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల మధ్య ఉండి వారి నమ్మకాన్ని తిరిగి పొందేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు మానుకుని నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, దిశా కమిటీ అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిమల్ల ప్రసాదు, ఉప సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి కోడం రాంమోహన్, గ్రామ పంచాయతీల సర్పంచులు ఈసం భవతి, స్వప్న, ఉమామహేశ్వరి, మట్ట బాబురావు, వాగబోయిన చంద్రావు, నాగ కుమారి, సుమలత, ఉప సర్పంచ్ నిట్ట శిరీష, రావిళ్ళ నర్సమ్మ, మండల నాయకులు ఉడుముల లక్ష్మీ రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,బండారు సాంబ, హేమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్యాణి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీలో గంజాయి పట్టివేత

○కల్లూరు లో గంజాయి అక్రమ రవాణా సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

○రూ లక్ష యాభై వేల రూపాయల విలువగల గంజాయి స్వాధీనం

**కల్లూరు జూలై 14(జనంసాక్షి)**
కల్లూరులో పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీల్లో భాగంగా అక్రమంగా గంజాయి రవాణా సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి లక్ష యాభై వేల రూపాయల విలువ కలిగిన మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ముత్తులింగం తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి కల్లూరు పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ ముత్తు లింగయ్య స్థానిక ఎస్ఐ హరిత తో కలిసి మంగళవారం వివరాలు వెల్లడించారు.




కల్లూరు పట్టణానికి చెందిన షేక్ హబీబ్, బొడ్డు చందులు గంజాయి మత్తుకు అలవాటు పడి, గత ఏడాది 2025లో షేక్ హబీబ్ అతని స్నేహితులైన మణుగూరు పట్టణానికి చెందిన ఇరువురు వ్యక్తులతో కలిసి ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి వెళ్లి సన్నీ అనే వ్యక్తి దగ్గర నుండి గంజాయి కొనుగోలు చేసి కల్లూరులో చిన్న ప్యాకెట్లుగా చేసి త్రాగే అలవాటు ఉన్నవారికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఇటీవల జైలు నుంచి రిలీజ్ అయిన హబీబ్ కొద్దికాలం బాగానే ఉంటూ కల్లూరులోని ఒక రెస్టారెంట్లో పనిచేసి నాడని, కానీ రెండు నెలల నుంచి ఎటువంటి పని లేకపోవడం తో మణుగూరు అత్తగారింటికి వెళ్ళినప్పుడు పాత స్నేహితుడైన తేజావత్ రమేష్ తో కలిసి ఇరువురు గంజాయి తాగారని, దాంతో మరల అలవాటు పడినాడని, అన్నారు. కల్లూరు వచ్చిన తర్వాత గంజాయి కోసం బొడ్డు చందు ని సంప్రదించగా చందు కొద్దిమొత్తంలో 500 రూపాయలకు ముద్దునూరు లో తెచ్చి ఇచ్చాడని, ధర ఎక్కువగా ఉండడం గంజాయి తక్కువ రావడంతో హబీబ్ చందులు మరల ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి నకు ఈ నెల 7 తారీఖున వెళ్లినారని, అలా వెళ్ళుటకు బండి ఏర్పాటు చేసినందుకు తేజవత్ రమేష్ గంజాయిలో వాటా అడిగాడని, సరేనని తెచ్చిన దాంట్లో అరకేజీ తేజవత్ రమేష్ కి ఇచ్చినట్లు నిందితులు చెప్పారని సీఐ తెలిపారు. కల్లూరు వచ్చిన తర్వాత అట్టి గంజాయిని అమ్ముటకు చందు ద్వారా పేరువంచ గ్రామానికి చెందిన ప్రవీణ్, చిన్న ప్రవీణ్ హరీష్ లను సంప్రదించగా వారు ఒప్పుకున్నారని, దాంతో తేజావత్ రమేష్ దగ్గర ఉన్న అరకేజీ కూడా తెప్పించి, ముగ్గురు కలిసి మొత్తం మూడు కేజీలు అమ్మి మల్కనగిరి వెళ్లి మరలా పెద్ద మొత్తంలో లాభాలు గడిద్దాం అన్న దురుద్దేశంతో హబీబ్, చందు రమేష్ లు 13వ తేదీ ద్విచక్ర వాహనంపై పేరువంచ వెళు ్లచుండగా షుగర్ ఫ్యాక్టరీ దగ్గర వాహనాలు తనిఖీలో పోలీసులు పట్టుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి రూ 1,50,000 విలువ కలిగిన మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కుతరలించినారు. ఇట్టి కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.. ఇట్టి కేసు దర్యాప్తులో లో ఎస్సై హరిత, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహారావు, లక్ష్మీపతిలు, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, సత్యనారాయణ, రఫీ, విజయ్, రంగారావు లను అబినందించారు. గంజాయి అక్రమంగా కొనుగోలుచేసిన, రవాణాకు పాల్పడిన, విక్రయించిన సేవించిన నేరం కావున అట్టి వారిపై చట్టరీత్య కఠిన చర్యలు చేపట్టబడతాయని సిఐ ముత్తు లింగం హెచ్చరించారు., నేరాలకు పాల్పడే వారి సమాచారం తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడుతుందని వారి వివరాలను గోప్యముగా ఉంచబడతాయని తెలిపినారు.



## విధి నిర్వహణకు వెళ్లిన జర్నలిస్టులను అడ్డుకోవడం సరికాదు

◆పినపాక మండల రిపోర్టర్ల జేఏసీ ఖండన

**పినపాక, జూలై 14 (జనంసాక్షి):**
పినపాక మండలం బందగిరి నగరంలో విధి నిర్వహణ కోసం వెళ్లిన జర్నలిస్టులను "ఇక్కడికి రావద్దు" అంటూ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం సరైన విధానం కాదని పినపాక మండల రిపోర్టర్లు ఖండించారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో సమావేశమైన పాత్రికేయులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం, కేసులు నమోదు చేస్తామనడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అటవీ ప్రాంతాల్లో మీడియా ప్రవేశంపై ప్రభుత్వం లేదా సంబంధిత శాఖ చట్టపరమైన నిబంధనలు జారీ చేస్తే వాటికి అనుగుణంగానే వ్యవహరిస్తామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని పినపాక మండల పాత్రికేయులు కోరారు.

## సీఐటీయూ రాష్ట్ర నాయకులు మోహన్ రావు సతీమణి కాంతమ్మ మృతి నివాళులర్పించిన పోతినేని,నున్నా



**ఖమ్మం రూరల్, జూలై 14 (జనంసాక్షి ) :**
సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు సతీమణి కాంతమ్మ(45) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.కాంతమ్మ మృతదేహంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శిలు నున్నా నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతురాలికి భర్త,ఇద్దరు కుమారులు ఉన్నారు. కాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు మామిండ్ల సంజీవ్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్,యర్రా శ్రీను,జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్,దొంగల తిరుపతిరావు,ఎస్కే.మీరా సాహెబ్,ఎండీ.జబ్బార్,షేక్ బషీరుద్దీన్,కొమ్ము శ్రీను,నెల్లూరి వీరబాబు,సీఐటీయూ నాయకులు మూదాం శ్రీనివాసరావు,దోనోజు లక్ష్మయ్య,తిరుమల చారి,బండారు యాకయ్య,పగిడికత్తుల నాగేశ్వరరావు,నందిగామ కృష్ణ,కోటి శ్రీనివాసరావు, కళ్యాణ్,ఏటుకూరు ప్రసాద్ రావు,భూక్య నాగేశ్వరరావు, కస్థల ఆంటోనీ,దొడ్డ భారతమ్మ తదితరులు ఉన్నారు.



## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన సదస్సు

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామంలో చింతలపాలెం పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు,గ్రామస్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్ పరమేష్ మాట్లాడుతూ నిరంతరం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పిలుపుని చ్చారు.ప్రయాణ సమయంలో వాహన దారులు ఈ క్రింది జాగ్రత్తలను తప్పునిస రిగా పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం అత్యంత ప్రమాదకర మని,బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పునిస రిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనం నడపరాదు, మద్యం మత్తులో వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాల ని హెచ్చరించారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పునిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల ని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిం చే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రయాణాల్లో స్వీయ రక్షణే ప్రధానమని పరమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు మరియు వాహనదారులు పాల్గొన్నారు.

## కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డికి గుర్రంపోడు లో ఘన సన్మానం

**గుర్రంపోడు, జూలై 14 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డికి గుర్రంపోడు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసే నాయకుడికి ఈ పదవి దక్కడం పట్ల స్థానిక నేతలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలుఈ సన్మాన కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ చనమల మాధవి – జగదీశ్వర్ రెడ్డి, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ చనమల యాదవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్ట నరసింహ, మాజీ సర్పంచులు కంచర్ల జగదీశ్ రెడ్డి, ఊర వెంకటయ్యలు పాల్గొన్నారు.అలాగే వివిధ గ్రామాల సర్పంచులు మారపాక శంకర్, సూదిని జగదీశ్వర్ రెడ్డి, గుండెబోయిన కిరణ్, దాసరి సైదులు, గూగుల లింగయ్య, చాడ చక్రవర్తి, మారపాక నరేందర్, మారుపాక రాజశేఖర్ తదితరులు వెంకటేశ్వర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వేరెడ్ల వెంకట్ రెడ్డి, మామిడి పెద్దలు, వలిశెట్టి వెంకటయ్యలతో పాటు వివిధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



హాలియా పట్టణం, కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి గారి అత్తగారైనా యెల్లూరి జానకమ్మ గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారుడ ఎమ్మెల్సీ యంసీ. కోటిరెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచంపల్లి నూతన గ్రంథాలయ చైర్మన్‌గా చింతకుంట్ల కృష్ణారెడ్డి





**భూదాన్ పోచంపల్లి, జూలై 14 (జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి గ్రంథాలయానికి నూతన చైర్మన్‌గా చింతకుంట్ల కృష్ణారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉత్తర్వులు జారీ చేయగా, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చింతకుంట్ల కృష్ణారెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు పాక మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్ దేవరాయ కుమార్, సురపల్లి రాధిక రమేష్, కో-ఆప్షన్ సభ్యుడు మద్ది మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన సీఎంపై కేసు నమోదు చేయాలి

## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నేతలు



**మునగాల, జూలై 14 (జనంసాక్షి):**
ప్రజల ఓట్లతో గెలిచి రాజ్యాంగబద్ధంగా బాధ్యతాయుతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసిఆర్ పై, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లపై, రాష్ట్ర రైతులపై హింసను ప్రేరేపించేలా వారి రక్తాన్ని పంట పొలాల్లో చల్లాలని అత్యంత వివాదాస్పద ప్రమాదకర వ్యాఖ్యలు చేస్తూ హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటంపై భారతీయ న్యాయ సహిత (బిఎన్ఎస్) 2023 కింద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఎస్ఐ రత్నంకు రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూలై 11న హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి ఫెవిలియన్లో జరిగిన అధికారిక మీడియా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తూ, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా తీవ్రస్థాయి వ్యాఖ్యానాలు మాట్లాడటం రాష్ట్రంలో హింసను ప్రేరేపించే చర్యలకు ఊతమిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా సమాధానమిస్తూ ఈ కరువు సమస్య తీరాలంటే ప్రతిపక్ష నేత కే. చంద్రశేఖర రావు, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, కేటీఆర్ కుటుంబ సభ్యులు, రైతుల రక్తాన్ని తెలంగాణ రైతుల పొలాల్లో చిందించడానికి కూడా తాను సిద్ధమే అని వ్యాఖ్యానిస్తూ, అంతటితో ఆగకుండా ప్రతిపక్ష నాయకులు తమ ఒంటికి బండరాళ్లు కట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టులో దూకి చావాలని, అప్పుడే తెలంగాణకు శాశ్వత విముక్తి లభిస్తుందని వ్యాఖ్యానించడం అత్యంత దుర్మార్గమన్నారు. రాష్ట్ర రాజకీయాలలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు ఎవరు కూడా ఇప్పటివరకు ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. అలాంటిది రాష్ట్ర ముఖ్యమంత్రి పదవితో పాటు, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే రాష్ట్ర హోంశాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య అని, తక్షణమే అతనిపై కేసునమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు సీతారాములు, దొంగరి శీను, సోంపగుసైదులు, గడ్డం లింగయ్య, గణపవరం గ్రామ శాఖ అధ్యక్షుడు రామాచారి, గవిని శ్రీనివాస్ యాదవ్, జితేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ప్రతి రంగంలో ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాస శృతి సౌజన్యంతో నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సప్పిడి నందినికి 10వేల రూపాయల ఆర్థిక సాయంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో రాణించే వారికి, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించడం హర్షణీయమని అన్నారు. విద్యార్థులు సద్వి నియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలంది స్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్ష, కార్య దర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, సుభాష్ చంద్రబోస్, బత్తిని ఉపేందర్, కాసర్ల సైదులు, గడ్డం వీరబాబు, ధరావత్ వీరా సింగ్, గంగాధర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




# హాలియాలో జల సంరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమం

**హాలియా (జనంసాక్షి):**
మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ "జల సంచయ్ జన్ భాగిదారి" కార్యక్రమంలో భాగంగా జల సంరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది నీటిని పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటి సంరక్షణను ప్రోత్సహించడం, లీకేజీల నివారణ వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కె. రవీందర్ రెడ్డి నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.



# పీఆర్సీ, డీఏలు వెంటనే ప్రకటించాలి

## సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 1న రాష్ట్ర మహాధర్నా : తపస్ హెచ్చరిక

**భువనగిరి, జూలై 14 (జనంసాక్షి)**
ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) డిమాండ్ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ధర్నాలో జిల్లా అధ్యక్షురాలు రేపాక ఉమా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు యాదగిరి మాట్లాడుతూ, పీఆర్సీని వెంటనే ప్రకటించి, ఆరు డీఏలను విడుదల చేయడంతో పాటు అన్ని పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ నివేదికను తక్షణమే విడుదల చేసి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించా లని, ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించి, ఇకపై ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆరు డీఏల ప్రకటనపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పెన్షనర్లు తమ బెనిఫిట్స్ కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్నారని, వారి బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించి, ఎంటీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్స్ 010 పద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని, జీవో-190ను విద్యాశాఖలో పూర్తిస్థాయిలో అమలు చేసి, అప్పీలు చేసుకున్న అందరికీ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయడంతో పాటు, సుప్రీంకోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేసి అందరికీ ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల, ఆశ్రమ, ఎయిడెడ్ విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు 40 శాతం మార్కులను అర్హతగా నిర్ణయించాలని, 2008 డీఎస్సీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరారు.

హెల్త్ కార్డుల అమలు పేరుతో ఉద్యోగుల జీతాల నుంచి వాటా కోత విధించడం సరికాదని పేర్కొంటూ, ట్రస్ట్ ఏర్పాటులో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించిన తర్వాతే అమలు చేయాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కోసం వెంటనే గ్రాంట్లు విడుదల చేయాలని, ఉపాధ్యాయుల వార్షిక పదోన్నతులు, బదిలీల క్యాలెండర్‌ను ప్రకటించాలని కోరారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం అందజేశామని తెలిపారు.

ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోతే ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహిస్తామని తపస్ నాయకులు హెచ్చరించారు.

ధర్నాలో తపస్ రాష్ట్ర నాయకులు సీవీ శ్రీనివాస్, కొత్తకొండ శ్రీధర్, పెద్దిరెడ్డి శంకర్‌రెడ్డి, జిల్లా నాయకులు జెనీ వెంకటేశ్వర్లు, పలుగురాళ్ల రాజు, ఉట్కూర్తి లక్ష్మణ్, శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెన్షనర్ల సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, సుకుమార్ హాజరై సంఘీభావం ప్రకటించారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టడమే భవిష్యత్‌కు భరోసా

**సూర్యాపేట (జనంసాక్షి):**
వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు భావితరాలకు నీటి వనరులను భద్రపరచవచ్చని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వర్షాన్ని పట్టుకోండి ప్రచార కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వర్షపునీటి సంరక్షణపై పట్టణంలో విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ర్యాలీని ప్రారంభించి ప్రజలకు వర్షపు నీటి సంరక్షణ అవసరాన్ని వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద, ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ భవనంలో వర్షపు నీటి సేకరణ గుంతలను ఏర్పాటు చేయడం కాలానుగుణ అవసరమన్నారు. వర్షపు నీటిని వృథాగా వదిలేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకుంటే భూగర్భ జలాలు పెరిగి, భవిష్యత్తులో తాగునీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. ప్రతి పౌరుడు నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించి వర్షపునీటి




సేకరణకు సహకరించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ వర్షపునీటి సేకరణ గుంతలు భూగర్భ జలాలను పునరుజ్జీవింపజేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం ద్వారా బోర్లలో నీటి మట్టాలు పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు నీటి వనరులను భద్రపరచవచ్చని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు, గృహాల వద్ద వర్షపునీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రవి మహల్ కన్వెన్షన్ హాల్, పిఎంశ్రీ జడ్‌పీ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వర్షపునీటి సేకరణ గుంతలను పరిశీలించారు. వాటి నిర్మాణం, పనితీరు, ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు. ఈ అవగాహన ర్యాలీలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డీఈ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారామచంద్రస్వామి వారి మాస కళ్యాణం

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలోని సీతారామచంద్రస్వామి వారి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం స్వామివారి మాస కళ్యాణంను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా కళ్యాణతంతును నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి సోమ అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, స్వాతి, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని ఆదా చేద్దాం - భావితరాలకు భద్రత కల్పిద్దాం

**నేరేడుచర్ల( జనంసాక్షి)**



ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడ వచ్చని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు అన్నారు. భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న జల్ సంచయ్ జన భాగీదారి 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువత అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటి వృథాను నివారించాలని, భూగర్భ జలాలను పెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్, నేరేడుచర్ల నందు పిల్లలకు ఇంకుడు గుంతల మీద అవగాహన కల్పించి "జల ప్రమాణం చేయించారు. నీటి ప్రతి బొట్టు అమూల్యమైనది. భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటి సంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంత మవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన భాగీదారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్సీ ప్రకటించి పెండింగ్ డిఏలను వెంటనే చెల్లించాలి

సూర్యాపేట (జనంసాక్షి):
పీఆర్సీ ప్రకటించి పెండింగ్ డిఏలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు యామా రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు పీఆర్సీ, 6 డీఏలు, పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని అన్నారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. పీఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకుని, 51 శాతం ఫిట్మెంట్ ప్రకటన చేయాలని కోరారు. ఈ కుబెర్ లో పేరుకుపోయిన పెన్షనర్స్ తో సహా అందరికి పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలన్నారు. భవిష్యత్ లో ఏ బిల్లు పెండింగ్ లో లేకుండా చూడాలని పేర్కొన్నారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ మహిళా ఉపాధ్యాయుల, సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, ఎంటీఎస్ ను అమలు చేయాలన్నారు. మోడల్ స్కూల్ 010 పద్దు విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలన్నారు. 2003 డీఎస్సీ వారికి ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. అన్ని రకాల గురుకుల ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల సమస్యలతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 40శాతం మార్కులు అర్హత గా నిర్ణయం చేయాలన్నారు. 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జూలకంటి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి హరి ప్రసాద్, సుందరి శ్రీనివాస రావు, తాటికొండ రవీందర్ రెడ్డి, రామారావు, లింగయ్య, తిరుమలేష్, జితేందర్ రెడ్డి, పూల్ సింగ్, రవి కుమార్, సాయి కుమార్, శ్రీజ, సువర్ణ లక్ష్మి, ప్రశాంతి, శ్రీనివాస్, సంతోష్ కుమార్, కార్తీక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోటి రెడ్డి, ఉపేందర్, వేణు గోపాల్, ఫణి, నాగేశ్వర్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ పోరాట ఫలితం

## మెల్లచెరువు మెయిన్ రోడ్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం

**మేళ్లచెరువు జనంసాక్షి :**
డివైఎఫ్ఐ నిరంతర పోరాట ఫలితంగా మేళ్లచెరువు మెయిన్ రోడ్డు పక్కన డ్రైనేజీ పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి భావన ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ గత కొంతకాలంగా పోరాటం చేస్తోంది. మెయిన్ రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. అధికారుల నిర్లక్ష్యానికి చెక్ పెట్టి, ప్రజల ఇబ్బందులు తెలుసుకుని డివైఎఫ్ఐ చేసిన పోరాటం ఫలించింది. ప్రజా సమస్యలకే మా అంకితం – పోరాటమే మా మార్గం – పరిష్కారమే మా లక్ష్యం" అనే నినాదంతో డివైఎఫ్ఐ ముందుకు సాగుతోందని జిల్లా సహాయ కార్యదర్శి భావన ఆదినారాయణ తెలిపారు. "సమస్య ఎక్కడ ఉంటే అక్కడే ఉంటుంది డివైఎఫ్ఐ" అంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## వాహనదారులు నియమ నిబంధనలు పాటించి,

# రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

## ఏఎస్ఐ తాలూరి రాములు

**పెన్‌పహాడ్, జూలై 14 (జనం సాక్షి) :**
వాహనదారులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పెన్‌పహాడ్ ఏఎస్ఐ తాలూరి రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆటో నడిపే ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను కలిగి ఉండాలన్నారు. మద్యం మత్తులో ఆటోలు నడపడం వల్ల అమాయక ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, సిగ్నల్ జంపింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# జూలై 16 న రైతుల పక్షపాతి రాయల చంద్రశేఖర్ 2 వ వర్ధంతి నీ జయప్రదం చేయండి

## మాస్ లైన్ నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం జూలై 13 (జనంసాక్షి)**

దేశంలో పాలకులు మారుతున్నారు కానీ రైతుల జీవితాలు మారటం లేదని అలాంటి రైతాంగం కోసం ఆహార్నిశలు శ్రమించి వారి హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ రైతుల పక్షపాతి అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సభ జూలై 16వ తారీఖున ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతుందని అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం జరిగిన సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకురాలు గోకినపల్లి సరోజిని అధ్యక్షతన రాయల వెంకటనారాయణ భవనంలో సోమవారం జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వరావు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రైతాంగ ఉద్యమంలో అఖిలభారత స్థాయి నాయకుడిగా ఉత్తర దేశ పర్యటన చేశారని. చరిత్రక మైన ఢిల్లీ సరిహద్దులో కొనసాగిన రైతాంగ పోరాటంలో పాల్గొని మూడు నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు చంద్రశేఖర్ పోరాటం ఆగలేదని నాగేశ్వరావు అన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అమరుడై



2026జూలై 16 కు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రెండో వర్ధంతి సభను జరుపుకోబోతున్నామని సభను విజయవంతం చేయాలని కోరారు. ఎమర్జెన్సీ అనంతరం సిపిఎంఎల్ పార్టీ ఇచ్చిన పిలుపుని అందుకొని లీగల్. బహిరంగ అవకాశాలు రావడంతో రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా. రాష్ట్ర నాయకుడిగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా స్థాయికి ఎదిగిన నాయకుడు మన మధ్య దూరం కావడం తీర ని నష్టమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు రేపాకుల శివలింగం. పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. డివిజన్ నాయకులు ఫుల్లుగజ్జు వెంకటస్వామి. మీగడ సత్యం. వడ్లమూడి వెంకయ్య. మండల వెంకటేశ్వర్లు. దొడ్డ వెంకన్న. పోలే పొంగు ఉప్పలయ్య. తదితరులు. పాల్గొన్నారు



## ప్రమీల సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్ తాతా మధుసూదన్..

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**

ఖమ్మం లోని తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ నివాసి అయిన పిట్టల నాగేశ్వరరావు నెలకొల్పిన ప్రమీల సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాతా మధుసూదన్ మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సదుపాయాలు, అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలు, అత్యవసర చికిత్సా విభాగం, వైద్య సేవల గురించి హాస్పిటల్ నిర్వాహకులు తాతా మధుసూదన్‌కి వివరించారు. ప్రజలకు అత్యున్నత ప్రమా ణాలతో వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో హాస్పిటల్ నిర్వహణ చేస్తున్న కృషిని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరింత మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు పిట్టల నాగేశ్వరరావు, పిట్టల సతీష్ లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పగడాల నాగరాజు, బొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళి, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ షారుక్, పటేటి సాయి, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ బాలికల పాఠశాల

- **వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలి**
- **ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**

భువనగిరి, జూలై 14 (జనం సాక్షి)

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలను సందర్శించిన ఆమె ప్రధానోపాధ్యాయురాలితో మాట్లాడి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమై నెలకు పైగా గడిచినా ఇప్పటికీ విద్యార్థినులకు యూనిఫాంలు అందించకపోవడం ఆందోళనకరమన్నారు. లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ లేకపోవడంతో నాణ్యమైన విద్యకు ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఒకేషనల్ కోర్సుకు అవసరమైన పరికరాలు ఉన్నప్పటికీ బోధించేందుకు ఉపాధ్యాయుడు లేకపోవడంతో ఆ కోర్సు నిర్వీర్యంగా మారిందని విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా బాలికలకు సానిటరీ న్యాప్‌కిన్ల పంపిణీ నిలిచిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఆరో తరగతి విద్యార్థినులు బెంచీలు లేక నేలపై కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొనడం విచారకరమన్నారు. ఆరవ, ఏడవ తరగతి గదులు రేకులతో ఉండటంతో పాటు అవి పలు చోట్ల దెబ్బతినడంతో వర్షపు నీరు తరగతి గదుల్లోకి చేరి విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, భవనానికి మరమ్మతులు లేకపోవడంతో శిథిలావస్థలో కనిపిస్తోందన్నారు. తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థినులను వరండాల్లో కూర్చోబెట్టి బోధన నిర్వహించడం ప్రభుత్వ విద్యా వ్యవస్థ దుస్థితిని ప్రతిబింబిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థినులకు యూనిఫాంలు పంపిణీ చేయడంతో పాటు లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, ఒకేషనల్ టీచర్‌ను నియమించాలని, సానిటరీ న్యాప్‌కిన్ల సరఫరాను పునఃప్రారంభించాలని, బెంచీలు, అదనపు తరగతి గదులు, తాగునీటి సౌకర్యం కల్పించాలని, దెబ్బతిన్న రేకులను మార్చి భవనానికి మరమ్మతులు చేపట్టి రంగులు వేయాలని ఐద్వా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఐద్వా భువనగిరి పట్టణ అధ్యక్షురాలు మాయరాణి, మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి, పట్టణ నాయకురాలు అంబటి లలిత తదితరులు పాల్గొన్నారు.

## పూసుగూడెం వద్ద లారీ ప్రమాదం డ్రైవర్ దుర్మరణం

**ములకలపల్లి జులై 15 జనంసాక్షి :**



మండలంలోని పూసుగూడెం వద్ద సిమెంట్ ట్యాంకర్ లారీ అదుపుతప్పి గొయ్యిలో పడటంతో డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. డ్రైవర్ మనోజ్ కుమార్(28) ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు. సూర్యాపేటకు చెందిన లారీ లోడ్ ను పోలవరం తీసుకుని వెళ్లి అన్లోడ్ చేసి, తిరిగి పాల్వంచ యాష్ పాండ్ వద్దకు లోడ్ కోసం వస్తున్న క్రమంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. రాత్రి సమయం కావడంతో లారీని బయటకు తీయడం కష్టంగా మారింది.

## ఘనంగా డిసిసిబి చైర్మన్ 52 వ జన్మదిన వేడుకలు: కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు (జనంసాక్షి) :**

మునుగోడు మండల కేంద్రంలోని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ శ్రీ.కుంభం శ్రీనివాస్ రెడ్డి 52 వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ,కాంగ్రెస్ శ్రేణులతో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నర్సింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు , మరియు పలు గ్రామాల సర్పంచ్ లు,మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు..

### తక్షణమే ముఖ్యమంత్రి రైతులకు క్షమాపణ చెప్పాలి


**కోదాడ( జనం సాక్షి):**

రైతులకు సాగునీరు ఇవ్వాలని అడిగితే రక్తం పారిస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ముఖ్యమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ కోదాడ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా రైతాంగ సమస్యలపై, సాగునీటి సరఫరాపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యతారాహిత్యంగా, హింసను ప్రేరేపించేలా మాట్లాడటం దుర్మార్గమన్నారు. అన్నదాతలను ఆదుకోవాల్సింది పోయి, భయభ్రాంతులకు గురిచేసేలా వ్యాఖ్యలు చేయడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రిపై తక్షణమే చట్టరీత్యా కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ముఖ్యమంత్రి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతగాని అప్పారావు, మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, బోస్, వీరారెడ్డి, కంబాల జగ్గయ్య, పిచ్చిరెడ్డి,కొండల్, బాడిషానాగేశ్వర రావు, శ్రీను, రవి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడు కేజీబీవీలో 16న స్పాట్ అడ్మిషన్లుఖాళీగా 6, 7 తరగతులు, ఇంటర్మీడియట్ కోర్సు సీట్లుసద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్యేక అధికారి డి.విజయశ్రీ

**గుర్రంపోడు, జూలై 14:(జనంసాక్షి)**




మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026?27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 16న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించను న్నట్లు విద్యాలయ ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో ప్రస్తుతం వివిధ తరగతుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. తరగతుల వారీగా ఖాళీలు:6వ తరగతి: 13 సీట్లు7వ తరగతి: 10 సీట్లుఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (మహిళా ఆరోగ్య కార్యకర్త కోర్సు): 13 సీట్లుఅర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జూలై 16న విద్యార్థినులు తమకు సంబంధించిన అవసరమైన అన్ని అసలు ధ్రువపత్రాలతో నేరుగా పాఠశాలకు హాజరై ప్రవేశాలు పొందవచ్చని ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ స్పష్టం చేశారు.



## దాసాంజనేయస్వామి వారికి ప్రత్యేక అభిషేకం, రామయ్యకు నిత్యకల్యాణం.,

భద్రాచలం జూలై 14 (జనంసాక్షి)

భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం దాసాంజనేయస్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. తమలపాకులతో ప్రత్యేక అర్చన వైదిక సిబ్బంది నిర్వహించారు. అదేవిధంగా రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. కల్యాణ క్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు.

# స్మశాన వాటికను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**హాలియా జూలై 14 జనంసాక్షి**

హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు హాలియా ఇబ్రహీంపేట పాత బ్రిడ్జి సమీపంలోని స్మశాన వాటికను మంగళవారం సందర్శించి, అక్కడని పరిశుభ్రత పనుల్ని స్వయంగా పరిశీలించారు. సందర్శన సమయంలో మున్సిపల్ జేసీబీ సహాయంతో స్మశాన వాటికలో పెరిగిన కంపచెట్లను తొలగించి, అక్కడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో కలిపి పూర్తిగా చెరిపి పారిశుద్ధ్యకరణ పనులు పూర్తి చేశారు.చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, స్మశాన వాటికను ప్రజలందరికీ సౌకర్యవంతంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ఉపయోగపడేలా మున్సిపాలిటీ అభివృద్ధి చర్యలను చేపడుతోందని, మరింత శుభ్రత నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరలో తీసుకొస్తామని తెలిపారు.అంతేకాక నగర వ్యాపారస్తులు మరియు స్థానిక ప్రజలనూ ఆకర్షిస్తూ చైర్మన్ గారు రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదనిప్రతిరోజు సాయంత్రం మున్సిపల్ ట్రాక్టర్ ప్రతి ఇంటికి, వ్యాపార ప్రాంతాలకూ వచ్చి చెత్తాన్ని సేకరిస్తుందని, చెత్తను తప్పనిసరిగా మున్సిపల్ వాహనానికి మాత్రమే అందించాలని ప్రజలను కోరారు. రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని జరిమానాలు విధ బడతాయని హెచ్చరించారు."మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం... మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం" అని ప్రజలందరినీ పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాముల కావాలని చైర్మన్ వినయపూర్వకంగా పిలుపునిచ్చారు.




## ఘనంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలు

నూతనకల్ జూలై 14(జనంసాక్షి)

నూతనకల్ మండల కేంద్రము లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామెల్ పేదల పక్షపాతి అని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, గోరుగంటి రామకిషన్ రావు,సర్పంచ్ లు అనంతుల శ్రీను పాండవులు లింగన్న జటంగి నాగలక్ష్మి-గణేష్ యాదవ్ బానోతు శ్రీను గుగులోతు దిపా-శంకర్ నాయక్ లావుడ్యా జ్యోతి-సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపేల్లి వీరన్న, నకిరకంటి వెంకన్న, ఉప్పుల పాపయ్య, బొడ్డుపల్లి అంజయ్య, భూరెడ్డి సంజీవరెడ్డి,చురకంటి చంద్రారెడ్డి, సైరెడ్డి సుధీర్ రెడ్డి,పసుల అశోక్ యాదవ్,పగిళ్ళ అశోక్ రెడ్డి, పాల్వాయి నాగరాజు, జటంగి గణేష్ యాదవ్, బొల్క సైదులు యాదవ్,బయ్య గంగయ్య యాదవ్,బంటు బద్రి,ముత్యం ప్రసాద్,బంటు క్రాంతి,మూడ్ శంకర్ నాయక్,గుగులోతు రవి నాయక్,వీరబొయిన లింగయ్య,మడ్డి లింగయ్య గౌడ్,నకిరకంటి మధు తదితరులు పాల్గొన్నారు.



# పత్రికల్లో కథనాలు వచ్చినా కదలని యంత్రాంగం

- ○మాడుగులపల్లి వాటర్ ప్లాంట్ వివాదంపై అధికారుల మొండివైఖరి
- ○స్పందించని ఉన్నతాధికారులు సమస్యపై దృష్టి సారించని వాటర్ షెడ్ విభాగం
- ○పిల్లల దాహార్తి కంటే పట్టింపులే ముఖ్యమా? అని స్థానికుల ఆగ్రహం



అవసరమైతే నీళ్లు కొనుక్కొచ్చి పోస్తా ఆ ప్లాంట్‌తో మాకు సంబంధం లేదు!

○మాడుగులపల్లి ఎంఈఓ బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు
○బడి పిల్లలు, గ్రామస్థులకు ఉపయోగపడే వాటర్ ప్లాంట్ మూలన ప్రశ్నించినందుకు విలేకరులపై బెదిరింపులు, రుబాబు

మాడుగులపల్లి జూన్ 29 (జనంసాక్షి ):

30 Jun 2026 - Page 1
https://epaper.janamsakshi.org/clip/508300

మాడుగులపల్లి జూలై 14 (జనంసాక్షి ):

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మించిన వాటర్ ప్లాంట్ వివాదం రోజురోజుకూ ముదురుతోంది గ్రామానికి, బడి పిల్లల తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడే ఈ ప్లాంట్ ప్రారంభానికి నోచుకోకుండా నిరుపయోగంగా మారడంపై పత్రికల్లో వరుస కథనాలు వచ్చినప్పటికీ, సంబంధిత అధికారులు కనీసం స్పందించకపోవడం గమనార్హం ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్లాంట్ వ్యవహారంలో అటు వాటర్ షెడ్ (వాటర్ షెడ్) విభాగం అధికారులు కానీ, ఇటు స్థానిక పరిపాలన అధికారులు కానీ దృష్టి సారించకపోవడంపై మండల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

**నిర్లక్ష్యంపై వార్తలు రాస్తే బెదిరింపులా?**

పాఠశాల ఆవరణలోనే ప్లాంట్ ఉండి, విద్యార్థులు చుక్క నీటి కోసం అల్లాడుతున్న వాస్తవాన్ని పత్రికలు వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే అయితే, ఈ సమస్యను పరిష్కరించాల్సింది పోయి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) పిల్లలకు అవసరమైతే నీళ్లు కొనుక్కొచ్చి పోస్తాను కానీ, ఆ ప్లాంట్‌తో మాకు సంబంధం లేదు అంటూ బాధ్యతారహితంగా మాట్లాడటమే కాకుండా, వార్త రాసిన విలేకరులను ఫోన్లలో బెదిరించడం కలకలం రేపింది పత్రికల్లో ఇంత పెద్ద ఎత్తున కథనాలు వస్తున్నా, ఉన్నతాధి కారులు సైతం దీనిపై దృష్టి సారించకపోవడం అధికారుల మొండివైఖరికి అద్దం పడుతోంది.

**రూపాయి లాభం లేని ప్రజాధనం**

అటు గ్రామస్తులకు, ఇటు పాఠశాల విద్యార్థులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో లక్షల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన వాటర్ ప్లాంట్, అధికారుల సమన్వయ లోపం, పట్టింపులేనితనం వల్ల తుప్పుపట్టే స్థితికి చేరుకుంది అధికారుల పట్టింపులు, అహంకారాల మధ్య బడి పిల్లలు దాహంతో అలమటించాలా? అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**కలెక్టర్ గారు.. తక్షణమే జోక్యం చేసుకోండి!**

ఈ వ్యవహారంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకంగా జోక్యం చేసుకోవాలని మాడుగులపల్లి మండల ప్రజలు, జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి పత్రికా కథనాలకు కనీసం విలువ ఇవ్వకుండా, సమస్యపై దృష్టి సారించని వాటర్ షెడ్ అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు విలేకరులను బెదిరించిన ఎంఈఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు తక్షణమే వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి బడి పిల్లలకు, గ్రామస్థులకు సురక్షితమైన తాగునీటిని అందించాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో అధికారుల తీరును మరింతగా ఎండగడతామని హెచ్చరిస్తున్నారు.

## రాఘవాపురం గ్రామస్తుల ప్రయాణ సౌకర్యార్థం కృషి చేసిన సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్

**బీబీనగర్ (జనంసాక్షి):**

మండలంలోని రాఘవాపురం గ్రామ ప్రజలు, ఉద్యోగులు జంట నగరాలకు వెళ్లేందుకు అనుకూలమైన మార్గంలో బస్సుల సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే విద్యార్థులు కళాశాలలకు వెళ్లేందుకు సమయానుకూలంగా బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో గ్రామస్తుల సమస్య పట్ల స్పందించిన గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ మంగళవారం చెంగిచెర్ల డిపో ఆర్టీసీ మేనేజర్ స్వాతిని కలిసి గ్రామస్తులు సమస్యను వివరించారు. రాఘవపురం గ్రామానికి దగ్గరలోని వెంకిర్యాల గ్రామానికి సికింద్రాబాద్ నుంచి వస్తున్న బస్సు సర్వీస్ ను పల్లెగూడెం-రుద్రవెల్లి మీదుగా రాఘవాపురం వరకు పొడిగించాలని వినతి పత్రం అందజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన మేనేజర్ స్వాతి ప్రజల సౌకర్యార్థం బస్సు సర్వీసు రాఘవపురం గ్రామం వరకు పొడిగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సురేష్ ను సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు కలిశారు. రాఘవపురం గ్రామం మీదుగా ఉదయం ఏడు గంటల సమయం లోపు బస్సు భువనగిరికి వెళ్తుందని, దీంతో విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలకు, ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు కష్టంగా ఉందని బస్సు సమయాన్ని ఎనిమిది గంటలకు పొడిగించాలని మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపసర్పంచ్ సిలువేరు కవితామహేష్, వార్డ్ సభ్యులు తోర్పునూరి రవి గౌడ్ న్యాలపట్ల అజయ్ గౌడ్, రక్తని పూర్ణిమకుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

## ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీకాంత్

**ఆళ్లపల్లి జూలై 14 ( జనంసాక్షి)**
మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ఏడుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి,ఆళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వాసం సుస్మిత, అనంతోగు గ్రామ పంచాయితీ సర్పంచ్ కల్తి వెంకటేశ్వర్లు, రామంజగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ .నాయకులఆధ్వర్యంలో(700812)ఏడులక్షల ఎనిమిదివందల పనేండ్ల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైన ఏడుగురు లబ్ధిదారుల తల్లిదండ్రులకు అందచేయడం జరిగిందని తెలిపారు అనారోగ్య సమస్యలతో హాస్పటల్ లో ఖర్చులు పెట్టి ఉంటే సీఎం రిలీఫ్ ఫండ్ ధ్వారా దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సాయం అందుతుందని అలాంటి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల దృష్టికి తీసుకువెళ్లి వారికి ఆర్థిక సాయం అందించేటట్లు చూస్తామని తెలిపారు ఇందిరమ్మ రాజ్యం రావాలని రాష్ట్రంలో ప్రజలందరూ బాగుండాలని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే ధ్యేయంగా మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజక వర్గం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరుగ్యారెంటీల పథకాలు అమల చేసి చూపిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ హరి,ఎండి అతహార్,సుతారి కృష్ణ,పాయం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జలగం సాయికుమార్ గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

**టేకులపల్లి,జూలై 14(జనంసాక్షి):**
టేకులపల్లి నుండి పెట్రాంచలక, ఎర్రాయిగూడెం, మొక్కంపాడు,బోడు తదితర గ్రామాలకు తిరుగుతున్న బోడు ఏరియా ఆటో అడ్డా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మహమ్మద్ షఫీ, నెల్లూరి శ్రీను, ఉపాధ్యక్షులుగా సురేష్,సహాయ కార్యదర్శిగా గురుమూర్తి, కోశాధికారిగా దరావతు శ్రీను తో పాటు 11మందితో ఎన్నిక జరిగినట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువకులు ఎలాంటి ఉపాధి లేక అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసి కుటుంబాలను పోషిస్తున్నా రని అన్నారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువులు చదువి ఏ ఉపాధి అవకాశాలు లేక ఆటోలు కొనుగోలు చేసి జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.మహాలక్ష్మి పథకంతో ఆటోలు తిరగడమే ఇబ్బంది కరంగా మారిందని ఆటో ఫైనాన్స్ కట్టడమే గగన తలంగా మారిందని అన్నారు.ఆటో కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ నేటికీ అమలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వాటిని తక్షణమే ఆటో కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికైన కమిటీ ఆటో కార్మికుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రయాణికులతో సోదర భావంతో మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేష్, సతీష్,చందు తదితరులు పాల్గొన్నారు.







# గురుకుల హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి

**కల్లూరు, జూలై 14 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్యాంపస్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల జూనియర్ కళాశాల హాస్టల్‌ను మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు ప. డైనింగ్ హాల్, వంటశాల, స్టోర్స్ ఏరియా, డ్రైనేజీ వ్యవస్థ, తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధితఅధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం, తాగునీరు, వసతి, , క్రీడా సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే హాస్టల్ యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టల్ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని, దోమల నివారణ, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుచర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం హాస్టల్ నిర్వహణ, విద్యార్థినుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు నిర్వహించిన హాస్టళ్లలో పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు" అని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ బి. పద్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె రమేష్ , హాస్టల్ సిబ్బంది పి.డి.పి.టి. చిమ్మట త్రివేణి,పీఈటీ సాదం పద్మ తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర, జూలై 14 (జనంసాక్షి):**
మధిర పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందేలా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, కోట డేవిడ్, నకిరేకంటి గోవిందు, మోదుగు బాబు, సబ్బా ప్రసాద్, సాలిక సురేష్, రంజిత్ సాహు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తూ పీవైఎల్ నిరసన

**భూదాన్ పోచంపల్లి, జూలై 14 (జనం సాక్షి):**
పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న చలో సచివాలయం కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా భూదాన్ పోచంపల్లి పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ, పట్టణ నాయకుడు పోతగల నరసింహతో పాటు జిల్లావ్యాప్తంగా పీడీఎస్‌యూ, పీవైఎల్, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని పీవైఎల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ శాంతియుతంగా ఆందోళనలు చేపట్టే నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులు, నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.






## అంకె అప్పారావు మృతి పట్ల నివాళి

**మధిర, జూలై 14 (జనంసాక్షి):**
మధిర మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంకె సంధ్యారాణి భర్త అంకె అప్పారావు అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని మంగళవారం పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అప్పారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అదేవిధంగా మాది జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులుగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పల్లెపోగు సత్యానందం, మీనుగు వెంకటేశ్వర్లు, మీనుగు చైతన్య, కంభంపాటి రవి, పుట్ట పుల్లారావు, అంకె లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని అంకె అప్పారావుకు నివాళులర్పించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**భద్రాచలం జూలై 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి' కథనానికి స్పందన

## - మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు చేశారు..

### లీకవుతున్న భగీరథ పైప్‌లైన్

### రెండు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచింది

**గుర్రంపోడు, జూలై 13 (జనంసాక్షి):**
జూనుతుల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ దెబ్బతినడంతో నల్లవారికుంట, కాసారం గ్రామాలకు గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ పనుల సమయంలో సమన్వయ లోపం వల్ల పైప్‌లైన్‌పై బండరాయి పడటంతో ఈ ఘటన జరిగిందని మిషన్ భగీరథ మండల సూపర్‌వైజర్ పోలేని సత్తయ్య తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



జనంసాక్షి 14 Jul 2026 - Page 12 https://epaper.janamsakshi.org/clip/514707



**గుర్రంపోడు, జూలై 14, (జనంసాక్షి)**
గుర్రంపోడు మండలం జూన్ తుల సబ్‌స్టేషన్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకవుతూ, నల్లవారికుంట, కాసారం గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయిన ఘటనపై 'మన సాక్షి' పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు సమయంలో బండరాళ్లు పడి పైపులైన్ పగిలిపోయినట్లు వచ్చిన వార్తపై ఉన్నతాధికారులు స్పందించి,మరమ్మతు పనులు చేశారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపాన్ని సరిదిద్ది, నేటి సాయంత్రానికి తాగునీటి సరఫరాను విడుదల చేశారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన 'మన సాక్షి' పత్రికకు, త్వరగా స్పందించిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.పాఠశాలల ఆధునికీకరణపై ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి క్లాస్ రూమ్‌లోనూ సరిపడా గాలి, వెలుతురు ఉండేలా చూడాలన్నారు.విద్యార్థులు కూర్చునే బెంచీలు సౌకర్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్, కుమార్, డిఈ రమేష్,ఏఈ ఓబులేష్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. జూలై 15న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణ పంగ కృష్ణ పిలుపు



పెన్ పహాడ్, జూలై 14 (జనంసాక్షి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, సిపిఎం సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద భారీ ధర్నా జరుగుతుందని, ఈ ధర్నాకు నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణ పంగ కృష్ణ మంగళవారం పిలుపునిచ్చారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ నిరుద్యోగ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. అన్ని ప్రభుత్వ శాఖల లోని ఖాళీలను వెంటనే గుర్తించి, పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపట్టి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి హక్కు కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని 27వ వార్డులో సర్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి రోజు కనీసం 2500 ఫారాల లక్ష్యంతో పని చేసి, నిర్దేశిత గడువులోగా పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లు సకాలంలో ఫారాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలని,ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఫారం నింపాలని చెప్పారు.ఓటర్ల సంతకాలను చెక్ చేసుకోవాలని,మ్యాపింగ్ కరెక్ట్ గా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు, తహసిల్దార్ సాయి గౌడ్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో

**తుంగతుర్తి జులై 14(జనంసాక్షి)**
స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, ఈ మేరకు మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మందుల సామెల్ కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు, అంతేకాక ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బికోజి, నాయకులు దాసరి శ్రీను, మాచర్ల అనిల్, కొండరాజు, చింతకుంట్ల బాబు, కొండ పరశురాములు, రేగటి వెంకటేష్, నల్లు రామచంద్రారెడ్డి, మహేందర్ గౌడ్, అజయ్ కుమార్, దీప్లా నాయక్, పెండెం రామ్మూర్తి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, సృజన్. రామచంద్రు, గణేష్, వెంకటేష్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

**నూతనకల్ జూలై14(జనంసాక్షి)**
మండల కేంద్రంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై నూతన్‌కల్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల స్వీయ రక్షణకు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. వాహనదారులు ప్రయాణాల్లో ఈ క్రింది విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని సూచించారు.హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసం ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది మీ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పని వారు హెచ్చరించారుడ్రైవింగ్ లైసెన్స్ వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌ను తమ వెంట ఉంచుకోవాలి రోడ్డు వినియోగదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాద రహిత సమాజానికి సహకరించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ స్థానిక పోలీస్ సిబ్బంది లింగారెడ్డి సోమయ్య కాప రవి కప్పల రామ్మూర్తి తదితర వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీ తొలి సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆసుపత్రి అభివృద్ధి పనులు, వైద్య సేవల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. అత్యవసర మందులు, వైద్య పరికరాలు, ల్యాబ్ సామగ్రి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డయాగ్నస్టిక్ సేవలు నాణ్యతతో, నివేదికలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ఆసుపత్రి నిధులను మౌలిక వసతులు, మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యంగా వినియోగించాలని, ప్రతి ఏడాది ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది హాజరుపై నిఘా ఉంచి, ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.